క్లుప్తంగా

పౌష్టికాహారం పంపిణీ

పెద్దకొత్తపల్లి: మండలంలోని చెన్నపురావుపల్లి గ్రామ పంచాయతీ ఎదుట అంగన్‌వాడీ చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని శుక్రవారం సూపర్‌వైజర్ శోభారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె ఉన్నారని దీంతో లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగకుండ పౌష్టికాహారం అందజేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి



అచ్చంపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ సయ్యద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎండీ సయ్యద్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లకు సంబంధం లేకుండా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల్, వెన్నల, అనూష, రాకేష్, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కల్వకుర్తి టౌన్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛత హై సేవలో భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ప్రజలు అందించాలని, వాటి ద్వారా ఇతర అవసరాలకు చెత్తను వినియోగించుకునేందుకు వీలవుతుందని కమిషనర్ అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య ఇంజనీర్ శివ, రమేష్, వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా ఈశ్వర్‌లాల్

అచ్చంపేట రూరల్: పట్టణానికి చెందిన ఈశ్వర్‌లాల్‌ను డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శంకర్, కోశాధికారిగా శివకుమార్‌ను ఎన్నుకున్నట్లు ఈశ్వర్‌లాల్ తెలిపారు. లెక్చరర్లు కృష్ణగోపాల్, బాలరాజు, మల్లేష్, రమేష్, హుస్సేన్, గోపాల్, గాయత్రీ, ముంతాజ్, మధు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల ఏర్పాట్లపై ఆర్డీఓ సమావేశం

కల్వకుర్తి: పట్టణ కేంద్రంతో పాటు వెల్దండ, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు సంబంధించిన సెక్టోరియల్ ఉద్యోగులతో శుక్రవారం ఆర్డీవో శ్రీనివాస్‌నాయక్, తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి పోలింగ్ బూత్‌లు వద్ద ఏర్పాట్లపై చర్చించారు. నియోజకవర్గంలో 262 పోలింగ్ బూతులకు 24 మంది సెక్టోరియల్ అధికారులను నియమించారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిపై సమగ్ర నివేదికను అధికారులు తయారు చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాసునాయక్ కోరారు.

మంత్రి హరీశ్‌రావుకు వినతి

వెల్దండ: మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం హైదరాబాద్‌లో ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు డిండి–నార్లాపూర్ ప్రాజెక్టులో భాగంగా పట్టా భూములను కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని వినతిపత్రం అందించారు. త్వరలోనే సమస్య పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కర్ణాకర్‌రెడ్డి, సర్దార్, వెంకటయ్య ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని బెక్కెరలో శుక్రవారం కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల వినూత్న నిరసన



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక దీక్ష శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. పెద్దకొత్తపల్లిలో ఒంటికాలుపై నిరసన తెలిపారు. తాడూరులో ర్యాలీ నిర్వహించారు. వెల్దండలో ఆశ వర్కర్లు, కల్వకుర్తిలో కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. తెలకపల్లిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఆయా మండలాల్లో సీఐటీయూ నాయకులు మద్దతు ప్రకటించారు.

–సాక్షి, నెట్‌వర్క్



కల్వకుర్తి సుభాష్‌నగర్‌లో



చారకొండ జూపల్లిలో



కల్వకుర్తిలో

పార్వతీ తనయ.. పాహిమాం



ఈగలపెంటలో పూజలు నిర్వహిస్తున్న హైడెల్ డైరెక్టర్



నాగర్‌కర్నూల్ రాయిపాకులలో..

జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు స్థానికులు పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ రూపాలలో మండపాల్లో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యలను కుటుంబసభ్యులతో తిలకిస్తున్నారు. పలు మండపాల ఎదుట అన్నదానాలు ఏర్పాటు చేశారు. మహిళలు బొడ్డెమ్మ, బతుకమ్మ ఆడారు. రాజకీయ ప్రముఖులు, కులసంఘాల నాయకులు విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. కల్వకుర్తిలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పూజల్లో పాల్గొన్నారు. ఈగలపెంటలోని జెన్ కో ఉద్యోగుల నివాస కాలనీ విద్యుత్ కళాభారతిలో ఏర్పాటు చేసిన గణేశుడికి టీఎస్ జెన్ కో హైడెల్ డైరెక్టర్ వెంకటరాజం, సీఈ, ఎస్‌ఈలు ప్రత్యేక పూజలు చేశారు.

–సాక్షి, నెట్‌వర్క్

ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం



కందనూలు: ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆగస్టు నెలలో ప్రతిభ కనబరిచిన 24 మంది ఆర్టీసీ ఉద్యోగులకు నాగర్‌కర్నూల్ డిపోలో ఆయన అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డుపైన బస్సును ఎడమవైపు ఆపాలని కోరారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ టి. దేవరాజు మాట్లాడుతూ ప్రతిరూటులో కేఎంపీఎల్ పెంచాలన్నారు. ప్రయాణికులు చేయి ఎత్తిన వెంటనే బస్సులు నిలపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు బాల్ రెడ్డి, వీఎస్ నారాయణ, సేఫ్టీ వార్డెన్ సత్యం, ఈఐ రవికుమార్ పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలు కృష్ణవేణి, శ్రీదేవి, నాగమణి, పద్మ, రాముడు, సత్యం, హబీబ్ ఖాన్ ,బాలేమియా, పర్వతాలు, మాధవరెడ్డి ,వెంకట్ రాములు, సత్యం తదితరులు ఉన్నారు.

బీఎస్పీని ఆదరించాలి

అచ్చంపేట రూరల్: వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోత్యార్ని నాగార్జున్ కోరారు. శుక్రవారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ముఖ్య కార్యర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్బండ వర్గాల కు బీఎస్పీతోనే మేలు జరుగుతుందన్నారు. పట్టణ బీఎస్పీ అధ్యక్షుడిగా శేఖర్, అమ్రాబాద్ మండల అధ్యక్షుడిగా దాసరి చంద్రబాబును నియమించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మల్లయ్య, ఈశ్వర్, జాకీర్, శ్రీకాంత్, అంజి పాల్గొన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీ సభ

తెలకపల్లి: మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ కొమ్ము మధు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ 13వ విడత సభ కొనసాగుతోంది. 10 రోజుల కిందట మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధిహామీ పనులపైన సామాజిక తనికీ బృందం గ్రామాలలో వివరాలు సేకరించారు. 28 గ్రామాలకు సంబంధించిన సామాజిక మండల సమావేశంలో అధికారుల ఆధ్వర్యంలో సభ కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైంది. చేపట్టిన పనుల వివరాలు, సామాజిక సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది సభలో చదివి వినిపించారు. అడిషనల్ డీఆర్‌డీఓ రాజేశ్వరి, ఓసీ కృష్ణారావు, ఏవీఓ నసిరోద్దీన్, ఎంపీడీఓ భాస్కర్, ఎస్‌ఆర్‌పీ పాండు, ఏపీఓ మల్లేష్, ఈసీ రవితేజ, కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.
22ఎన్‌జికెఎల్503 పనులపై వివరాలు చర్చిస్తున్న అధికారులు, ఈజీఎస్ సిబ్బంది

పాఠశాలకు రూ.లక్ష విరాళం

కల్వకుర్తి: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ కోసం లయన్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్ ఏరియా లీడర్ చెన్నకిశన్‌రెడ్డి సమకూర్చిన రూ.లక్ష చెక్‌ను క్లబ్ సీనియర్ సభ్యుడు డా దామోదర్‌రెడ్డి శుక్రవారం హెచ్‌ఎం కృష్ణమోహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భాషా పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు..

కోడేరు: మండలంలోని నాగులపల్లి తండాకు చెందిన స్వామి, చంద్రమ్మలు చనిపోవడంతో అనాథలుగా మారిన నలుగురు పిల్లలను అబ్దుల్‌కలాం ఫౌండేషన్ చైర్మన్ సింగోటం రామన్న పరామర్శించారు. రూ.లక్ష ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో రవి, శ్రీకాంత్, మూర్తి, సాయికుమార్, నాగరాజు, సందీప్ యాదవ్, లాల్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో చెక్ అందిస్తున్న దామోదర్‌రెడ్డి

గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ జక్కుల వెంకటస్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ సాయికుమార్, సింగిల్ విండో చైర్మన్ రుక్మారెడ్డి పాల్గొన్నారు.

హజ్‌యాత్రికులకు సన్మానం

కల్వకుర్తిరూరల్: మక్కాయాత్రకు వెళ్తున్న పట్టణానికి చెందిన కుర్షిద్, ఇతిహాజ్, మోహిత్‌లను ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో మజర్, కుతూబ్, సోఫి తదితరులు పాల్గొన్నారు.

పాలక మండలి ప్రమాణ స్వీకారం



పెద్దకొత్తపల్లి: మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ దేవత నూతన పాలక మండలి శుక్రవారం కొలువుదీరింది. శుక్రవారం ఆలయంలో 13 మంది సభ్యులు ఈఓ రంగారావు ప్రమాణ స్వీకారం చేయించారు.

పాలక మండలి సభ్యులు

సి తిరుపతిరెడ్డి, బి సరోజ, ఎం బక్కయ్య, కె మాసయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రమేష్, ఈ జగదీశ్వర్‌రెడ్డి, సి వెంకటస్వామి, అశోక్‌రెడ్డి, బంగారయ్య, కె ఉమేష్, బుడుగు జగదీశ్వర్‌లు ఉన్నారు. కార్యక్రమంలో కొత్తపేట సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ రాముయాదవ్, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్‌రాజారవు, ప్రసాద్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్‌రావు, మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నాగరాజు, నర్సింహ, బాలస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు తప్పని తిప్పలు

తాడూరు: ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికులు సమ్మె చేస్తుండటంతో శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు వంట చేసి వడ్డించారు. ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు భోజన నిర్వహణకు చర్యలు తీసుకున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

లింగాల: మండలంలోని ఎర్రపెంటలో శనివారం హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సురక్ష పీపుల్స్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు.

అమ్రాబాద్: మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో మన్ననూర్ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిస్తునట్లు వైద్యాధికారి జాన్సన్ తెలిపారు.

నల్లమల అభివృద్ధే లక్ష్యం

బల్మూర్: నల్లమల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ నర్సయ్యయాదవ్, సర్పంచ్ శివశంకర్, ఉప సర్పంచ్ తిరుపతి, నాగయ్య, ఎంపీడీఓ దేవన్న, నాయకులు సుధాకర్, మల్లయ్య, తిరుపతయ్య, కార్యదర్శి చందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రస్తుతం నడుస్తున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, కోకన్వీనర్ దశరథం డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ను ముట్టడించి అదనపు కలెక్టర్ మోతీలాల్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మహేష్, కో కన్వీనర్ కురుమయ్య, భరత్, రమేష్, రాజమౌలి, నాగన్న, ఆంజనేయులు, శ్రీనివాస్, రాంప్రసాద్, చంటి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మహేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సౌట కాశీం, నాయకులు సాంబశివరావు, ప్రవీణ్, ఆంజనేయులు, వెంకటయ్య, రాజు, నందిని పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కల్వకుర్తిరూరల్: కుపట్టణానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ ప్రేమ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపాల్ చైర్మన్ ఎడ్మసత్యం శుక్రవారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, నేరటి శేకర్, కృష్ణమూర్తి, ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ

చారకొండ: గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎంపీడీఓ జయసుధ అన్నారు. మండలంలోని కమాల్‌పూర్ తండా, తిమ్మాయిపల్లిలో శుక్రవారం పర్యటించారు. అనంతరం నర్సరీ, పల్లెప్రకృతి వనాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో నూతన పంచాయతీ భవన నిర్మాణాల ఏర్పాటు కోసం స్థలాన్ని పంచాయతీ రాజ్ ఏఈ, ఎంపీడీఓ పరిశీలించారు. వారి వెంట ఎంపీఓ వెంకటేష్, సర్పంచ్ మహేష్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

కల్వకుర్తిరూరల్: మున్సిపాలిటీలోని 1వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసి ఆందోళన చేపట్టారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమస్యలను ఎమ్మెల్యే, కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతోనే ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో రాఘవేందర్‌గౌడ్, శేకర్ రెడ్డి, నర్సింహ, బాబిదేవ్, శ్రీధర్, నరేష్‌గౌడ్, లక్ష్మి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి వినతిపత్రం అందజేత



నాగర్‌కర్నూల్‌లో వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

నాగర్‌కర్నూల్‌రూరల్: న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రభుత్వానికి మంచి మనస్సును ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికులు వినాయకుడిని వేడుకున్నారు. శుక్రవారం పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, నాయకులు పాల్గొని మాట్లాడారు. జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

తాడూరు: వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, వంట కార్మికులు, రాజేశ్వరి, అలివేలమ్మ, చిట్టెమ్మ, భాగ్యమ్మ, అనురాధ, శశికళ పాల్గొన్నారు.

కల్వకుర్తి రూరల్: సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 28వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందించారు. కార్యక్రమంలో శాంతమ్మ, నిర్మల, భారతమ్మ, అనురాధ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ గణేశ్



అచ్చంపేట పట్టణంలో వెంకటేశ్వర కాలనీలో..



నాగర్‌కర్నూల్‌లోని నిమ్మ బావిగడ్డ గణేష్ యువత బృందం

మీరు పర్యావరణ పరిరక్షణలో భాగమై మట్టి గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్టించారా.. జిల్లాలోని అపార్ట్‌మెంట్, కమ్యూనిటీ లేదా ఇళ్లలో ప్రత్యేక ఆకృతుల్లో ఏర్పాటు చేశారా. అయితే మీ విగ్రహ ప్రత్యేకతలను 'సాక్షి'తో పంచుకోండి. మట్టి, ప్రత్యేక ఆకృతుల విగ్రహాలతో సెల్ఫీ తీసి వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామాను స్పష్టంగా పంపించండి. ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం.

వాట్సాప్ చేయాల్సిన నంబర్ 82473 73051

పెరటి తోటల పెంపకం మన సంస్కృతి

బిజినేపల్లి: గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు తమ ఇంటి పెరటిలో కూరగాయలు పెంపకం చేపట్టాలని అదే మన సంస్కృతి అని పాలెం కేవీకే సమన్వయకర్త డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాలెం కేవీకేలో ఆహార అనుబంధ స్థాపన రెండో రోజు ఉపాధి కూలీలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటి పెరటి ఆవరణలో కూరగాయల పెంపకాన్ని ప్రతి ఒక్కరు చేపట్టాలన్నారు. కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండేలా వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ ఏవిధంగా చేపట్టాలో కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. జ్యోత్స్న వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ శ్రీనివాస్, ఏపీఎం సుధాకర్, మహిళా కూలీలు పాల్గొన్నారు.

సీఐకి జర్నలిస్టుల ఫిర్యాదు

కందనూలు: జర్నలిస్టులను కించపరుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేస్తున్న ఆర్‌ఎంపీ సమీర్‌పై శుక్రవారం స్థానిక జర్నలిస్టులు సీఐ విష్ణువర్ధన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఆర్‌ఎంపీపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్‌లో శుక్రవారం ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్యగౌడ్ గ్రామస్తులకు కాంగ్రెస్ 6 గ్యారంటీల పథకాలపై ప్రచారం చేశారు. కార్యక్రమంలో కృష్ణయ్యగౌడ్, భీంరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

కొల్లాపూర్: మున్సిపాలిటీలోని 11వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి శుక్రవారం పర్యటించారు. వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గూర్చి కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్‌తో చర్చించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ మన్నెం, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ జమీర్, జవాన్లు శ్రీనివాస్, రమణ తదితరులున్నారు.

సమ్మె నోటీసు అందజేత

కోడేరు: ఈనెల 25 నుంచి సమ్మె చేస్తున్నట్లు ఆశావర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మహేశ్వరి, వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింహ్మ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్యామలమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించాలి

బిజినేపల్లి: విద్యార్థులు చదువులో ఒత్తిడిని జయించాలని జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలెం వేంకటేశ్వర ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సైకాలజీ డాక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రణాళికా ప్రకారం చదివితే ఒత్తిడి దూరం అవుతుందన్నారు. ఒత్తిడి గల కారణాలు, ఏవిధంగా నిర్మూలించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్, విద్యారాణి, అధ్యాపకులు మధన్‌మోహన్‌రెడ్డి, సుప్రజాత, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐపై ఫిర్యాదు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎన్‌ఆర్‌ఐ రాజ్‌బోడ్‌పై శుక్రవారం ఆ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అచ్చంపేట, తెలకపల్లి, బిజినేపల్లి, తాడూరు ఎస్‌ఐలకు వినతిపత్రం అందజేశారు.

సాక్షి, నెట్‌వర్క్

పంచాయతీ కార్మికుల నిరసన



కొల్లాపూర్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడారు. గతంలో సమ్మె చేపట్టిన కార్మికులతో మంత్రి దయాకర్‌రావు చర్చలు చేసి, పలు హామీలు ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలు ఆయన నెరవేర్చకపోవడంతో అక్టోబర్ 1వతేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 2వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్తారని వివరించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బాలస్వామి, మహెబూబ్, బాలరాజు, మల్లేష్, వెంకటేష్, పరమేష్, తదితరులున్నారు.

నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలి

అచ్చంపేట రూరల్/ ఉప్పునుంతల: వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని అచ్చంపేట ఆర్డీఓ గోపిరాం, సీఐ అనుదీప్ కోరారు. శుక్రవారం ఉప్పునుంతల మండలంలోని తాడూరు చెరువును కమిషనర్ శ్రీహరిరాజు, ఉప్పునుంతల, అచ్చంపేట ఎస్‌ఐలు గురుస్వామి, గోవర్ధన్, మున్సిపల్ సిబ్బందితో కలిసి వారు పరిశీలించారు. అచ్చంపేట పట్టణంలో ఈనెల 23న వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ ఆంజనేయులు, ఎక్సైజ్ ఎస్‌ఐ బాల్‌రాజు, భ్రమరాంబ ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లపు శ్రీను, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు



కందనూలు: నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డిలు మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దిలీపాచారి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దిలీపాచారి మాట్లాడారు. ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డిని కాంగ్రెస్‌లోకి పంపించింది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాల్ పోస్టర్లో అధికార బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఫొటో వేసుకోవడంలో ఉన్న ఆంతర్యం ఏంటో చెప్పాలన్నారు. అధికారం కోసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజవర్ధన్ రెడ్డి, నాగరాజు, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాము, జిల్లా అధికార ప్రతినిధి శ్రీశైలం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దయచూపండి.. సారూ!



చెంచు మహిళ చిట్టెమ్మ

బల్మూర్: దేవుడు వరమందించినా.. పూజారి కరుణించని చందంగా మారింది మండలంలోని కొండనాగుల ఏపీజీవీబీ మేనేజర్ తీరు. కొండనాగులకు చెందిన కాట్రాజ్ చిట్టెమ్మ తల్లి బాలమ్మ గతేడాది క్రితం మృతిచెందగా నామిని డబ్బులు రూ.56 వేలు తన కూతురు చిట్టెమ్మ ఖాతాలో జమ అయ్యాయి. అయితే బ్యాంకు మేనేజర్ లీగలేర్ తేవాలని నాలుగు నెలల నుంచి నిత్యం తిప్పుతుండటంతో తన చెల్లెలు దగ్గర నార్లాపూర్‌లో ఉంటున్న తాను రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని శుక్రవారం స్థానిక విలేకరులతో వాపోయింది. లీగలేర్ సర్టిఫికెట్ ఇచ్చినా కూడా కొర్రీలు పెడుతూ.. డబ్బులు ఇవ్వను పో అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటుంది. కాగా ఈ విషయమై బ్యాంకు మేనేజర్ ప్రణయ్‌ని 'సాక్షి' వివరణ కోరగా లీగలేర్ సర్టిఫికెట్‌లో అందరి వివరాలు లేకపోవడంతోనే డబ్బులు ఇవ్వలేదని, అన్ని వివరాలు ఇస్తే డబ్బులు చెల్లిస్తామన్నారు. అయితే బ్యాంకు మేనేజర్ తీరు పట్ల ఖాతాదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.